


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 02 ఆదివారం 05-01-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## వ్యవసాయ భూములకే

# రైతుభరోసా

## 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం

- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం - వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఎం రేవంత్



**హైదరాబాద్,జనవరి4:** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

**ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన**

**తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు**

**సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే**

**ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జనవరి4:** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## ఢిల్లీ ఎన్నికల కోసం 29మందితో బిజెపి జాబితా

**న్యూఢిల్లీ,జనవరి4:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ 29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థి రమేష్ బిధూరిని బీజేపీ నిలబెట్టింది. ఈ జాబితాలో బీజేపీ న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మను బరిలోకి దింపింది. ఆప్ అభ్యర్థి అరవింద్ కేజీవ్రాల్‌పై పర్వేష్ వర్మ పోటీ చేయనున్నారు. ఈ స్థానంలో సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ బరిలోకి దింపింది. మరోవైపు దుష్యంత్ గౌతమ్ కరోల్ బాగ్ నుంచి, మంజిందర్ సింగ్ సిర్సా రాజౌరీ గా÷–డ్గ÷న్ నుంచి, కైలాష్ గెహ్లాట్ బిజ్వాసన్ నుంచి పోటీ చేయనున్నారు. కరోల్ బాగ్ నుంచి దుష్యంత్ గౌతమ్, రాజౌరీ గా÷–డ్గ÷న్ నుంచి మంజిందర్ సింగ్ సిర్సా, బిజ్వాసన్ నుంచి కైలాష్ గెహ్లాట్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ సహా పలువురికి టిక్కెట్లు ఇవ్వబడ్డాయి. ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అల్కా లాంబా పోటీ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ శుక్రవారం ప్రకటించింది.

## మహిళల ఆర్థిక బలోపేతానికి

# సిఎం కృషి

**వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు**

**మంత్రి సీతక్క వెల్లడి**

**రంగారెడ్డి,జనవరి4:** సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూమహిళలుఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబ ట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు.

## ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్

# ఏటీయంగా మారింది

**- సిఎం చేతకాని తనం బయపడుతోంది - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్,జనవరి4:** కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరీంచే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు.

## ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు

**బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం**



**హైదరాబాద్,జనవరి4:** ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు.

## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**ఆలస్యంగా 250 విమానాల రాకపోకలు**

**న్యూఢిల్లీ, జనవరి 4:** చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢిల్లీ సహా హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (22436) దాదాపు నాలుగు గంటల కంటే ఎక్కువ ఆలస్యంగా నడుస్తోంది. వారణాసి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 14 గంటలు, మరో న్యూఢిల్లీ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిది గంటల 17 నిమిషాలు, ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏడు గంటలకు పైగా ఆలస్యంగా నడుస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, లక్నో, ఆగ్రా, కర్నాల్, ఘజియాబాద్, అమృత్‌సర్, జైపూర్ సహా ఇతర ప్రాంతాల్లోని ప్రధాన నగరాల్లో దృశ్యమానత దారుణంగా పడిపోయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.



# "మానుకోట లో ఓవ్యాపారి అక్రమ భూమి విలువ

# 1000 కోట్లను స్వాదీన పర్చుకోవాలి

## ముఖ్య మంత్రి గారు! అప్పులకోసం ప్రపంచ బ్యాంక్ కంటే వీటిని రికవరీ చెయ్యండి

**ఏ పార్టీ అధికారం లో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతూ అక్రమ ఆస్తులు కాపాడు కుంటున్నాడు**

**ప్రభత్వానికి చెందవలిసిన ఆదాయాన్ని భారీ గండి కొడుతున్నాడు**







**తొలి సమయం బ్యూరో హైదరాబాద్ జనవరి 4:**
ఓ గౌరవ ముఖ్యమంత్రి గారు!.. ప్రభుత్వ అవసరాల నిమిత్తం అప్పుల కోసం బ్యాంకులకు వెళ్ళకండి. మా మానుకోటలో ఓ వ్యాపారి 1000 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకొన్నారు,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ అక్రమ భూమితో కూడుకున్న ఆస్తిని కాపాడుకుంటున్నాడని, దాన్ని వెంటనే రికవరీ చేసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులో భీమా నాయక్ అన్నారు.

ఓ వ్యాపారి వెయ్యికోట్ల విలువచేసే కబ్జా భూమిని రికవరీ చేయాలని ఎమ్మార్వోకు ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా అనేక ఆసక్తికరమైన ఆరోపణలు చేస్తూ మాట్లాడారు పట్టణ కేంద్రంలో 107 సర్వే నంబర్ లో 1-34 ఎకరం 34 గుంటలు,సర్వే నంబర్ 110లో 0.21గుంటలు భూమిని ఆక్రమించుకొని గత 30 సంవత్సరాలయింది అన్నారు. సుమారు ఆ భూమి విలువ 1000 కోట్లు ఉంటుందన్నారు ఆ భూమిలో వ్యాపార సమూహాలకు సంబంధించిన స్వెట్టర్స్ కిరాయి రూములు. మిల్లులు అక్రమ నిర్మాణాలు చేపట్టాడన్నారు. వాటికి వస్తున్న కిరాయి లక్షల్లో ఉంటుందన్నారు.అట్టి ప్రభుత్వానికి చెందవలసిన ఆదాయాన్ని గండి కొడుతున్నారని అన్నారు.గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలువని రహస్యం ఏమీ కాదు అన్నారు.

గతంలో కలెక్టర్ ప్రీతి మీనా ఆస్తులను రికవరీ చేసే ప్రయత్నం చేయగా, విఫలమైందన్నారు. ఆ భూమిలో 20049 గజాల గ్రీన్ ల్యాండ్ సైతం ఉన్నదని ఆరోపించారు ప్రైవేట్ ల్యాండ్ సర్వే నెంబర్ 156 లో 700 గజాలను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. తక్షణమే విచారణ జరిపి ఆ భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని గత 30 సంవత్సరాల నుంచి లబ్ధి పొందిన వారి నుంచి మొత్తం సొమ్మును ప్రభుత్వం రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హక్కుల పోరాట సమితి విన్నపం అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ - రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**తొలి సమయం మహబూబాబాద్ జనవరి4:**
రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ నాథన్ కెకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ఈఈ రోడ్లు భవనాల భీమ్లా నాయక్, రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, జిల్లాలో ప్రమాద స్థలాలను గుర్తించాలని, రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై క్షేత్రస్థాయిలో విద్యాసంస్థలు , బహిరంగ ప్రదేశాలు, డ్రైవర్స్ యూనియన్ స్వచ్ఛంద సంస్థలు, తదితరులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించేందుకు పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు

## ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ

## జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి

**ఆర్థిక సాయం 10000 అందజేత**



**తొర్రూరు తొలి సమయం జనవరి 4**
పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన గాడి పెల్లి సారయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ గురై హనుమకొండ రోహిణి హాస్పిటల్ చికిత్స తీసుకుండగా వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని తన ప్రతినిధుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు గాడి పెల్లి రాములు గాడి పెల్లి యాకయ్య చిర్ర దర్గయ్య గాడి పెల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల ఆవిష్కరణలో సమస్త

# మానుకోట సామాజిక శక్తులు

- కొమరంభీమ్,స్వామి వివేకానంద (ముసగు తొలిగింపు )విగ్రహాలు ఆవిష్కరణ
- శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్, తక్కెల్లపెల్లి రవీందర్ రావు




**తొలి సమయం మహబూబాబాద్ జనవరి4:**
సమస్త సామాజిక,ఉద్యమం, కుల పోరాట యోధులు. నడుమ, శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్, ఎమ్మెల్సీ తక్కెల్లపెల్లి రవీందర్ రావు లు పాల్గొని విగ్రహాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త హెూమ్ నారాయణ, మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న సూర్నపు సోమయ్య ,మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు పెల్లి ఉపేందర్.కామా సంజీవ రావు కేవీపీఎస్ నాయకులు దుడ్డెలరామూర్తి,సిపిఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి,విజయ్ సారధి బోడ లక్ష్మణ్, భీమా నాయక్, హరినాయక్, కన్నా, వెంకన్న, గిరిధర్ గుప్తా వార్డ్ కౌన్సిలర్స్ ముత్యం వెంకన్న, చిట్యాల జనార్దన్ మైస నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారుడు రోహిత్‌ను అభినందించిన

# డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్




**తొలిసమయం, ఇల్లందు జనవరి 5:**
కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్ శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27నుండి 30వ తారీకు వరకు జరిగిన ఉత్తరప్రదేశ్, మధుర లో టెన్నిస్ క్రికెట్ అండర్ 19, జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనపరిచారి ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా అభినందినించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన మానసికోల్లాసము, ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఈరోజులలో పోటీలో గెలవడం అంటే మాములు విషయం కాదని అన్నారు క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్పసాధ్యపడదని అన్నారు. ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, అన్నారు. ప్రతి విద్యార్థి స్ఫూర్తి గా తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు బద్దల శేఖర్ రబ్బానీ పాషా, అంబటిపూడి వెంకటయ్య, రాయల నాగ శంకర్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, సీతారామాంజనేయశర్మ, మేకల లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు

## ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం

**తిరుమల,జనవరి4:** ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తరద్వారం ద్వారాస్వామిని దర్శించుకుంటారు.

# పూర్వ విద్యార్థులకు హ్యాట్సాఫ్

## విద్యార్థులకు టీ షర్ట్స్ , 43 ఏల్ ఈడీ టీవిని అందజేసిన డాక్టర్ దేవులపెల్లి కేశవ రావు

**- పిల్లలు బాగా చదివి వూరుకు, బడికి గొప్ప పేరు తేవాలి**

**- డాక్టర్ దేవుల పెల్లి కేశవ రావు - బల పాల గ్రామం లో సర్వత్రా వ్యక్త మౌతున్న సంతోషం**

తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ జనవరి 4:
పూర్వ విద్యార్థి డాక్టర్ దేవుల పెల్లి కేశవరావు శనివారం ప్రైమరి స్కూల్ కు 43 ఎల్ఈడి టీవీని (25000),టీ షర్ట్స్ (16,500) వితరణ చేయడం గ్రామం లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది, ఈ సందర్భంగా డాక్టర్ కేశవ రావు మాట్లాడుతూ బల్పాల పూర్వ విద్యార్థుల సహకారంతో పలు మౌలిక వసతులు కల్పించామని అన్నారు. భవిష్యత్తులో మా ఊరు బడిలో చదివే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మళ్ళీ మళ్ళీ సహకారం అందిస్తామన్నారు

పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అన్నారు రాష్ట్రంలోనే మన ఊరి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు విద్యార్థులు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత మాట్లాడుతూ.. స్కూలు పట్ల పూర్వ విద్యార్థుల స్పందన అద్వితీయం అనుసరణీయం ఆదర్శం అన్నారు, ఇంత మంచి వాతావరణంలో విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికి తీసేందుకు అంకితభావంతో పనిచేస్తూ 100% పాఠశాలను ప్రగతి బాటలో నడిపిస్తామని అన్నారు ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా విద్యార్థుల అభ్యున్నతికై పాటు తామని అన్నారు. పూర్వ విద్యార్థులకు మరియు డాక్టర్ కేశవరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ మమత వి జ్యోతి రామారావు గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బళ్ళ సంఖ్య రోజుకు రోజుకు తగ్గుతూ, కనుమరుగు అవుతున్న రోజుల్లో,తిరిగి ప్రభుత్వ బడులను భలోపేతం చెయ్యాలి, చదివే పేదపిల్లల్లో చదువుపట్ల ఆసక్తిని పెంచాలి. మౌలిక వసతులు కల్పించాలి, పూర్వ వైభవం ప్రభుత్వ బడిలో కల్పించాలి అంటే ప్రతిదీ ప్రభుత్వం పై ఆధార పడితే అంత సులభంగా జరిగే పని కాదు కనుక చదివిన బడి, జన్మదినిచ్చిన తల్లిదండ్రులను ఉన్న ఊరుకు తిరిగి ఎంతో కొంత సేవ చెయ్యాలి అనే తత్వం రావాలి, బలుపాల ప్రభుత్వ బడిలో చదివి ఎక్కడెక్కడో ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో నిక్షేపంగా జీవితాల్లో సెటిల్ అయిన పూర్వ విద్యార్థులు గత కొద్ది కాలంగా బలుపాల ప్రాథమిక స్కూల్ కు మౌలిక వసతుల కల్పనకు ఆసక్తిని వ్యక్తం చేస్తున్న తీరుకు ఆ ఊరు ప్రజలు హ్యాట్సాఫ్ అంటున్నారు






# రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి

## ప్రధాన రహదారి పై రాస్తారోకో చేసిన ఆదివాసి సంఘాలు

**తొలి సమయం నూగూరు వెంకటాపురం/ములుగు జిల్లాజనవరి 4:**
రోడ్ మారమ్మత్తులు వేగంగా చెయ్యాలని వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 163 జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు పూనెం సాయి, ఉయిక శంకర్, కోర్స నరసింహమూర్తి,మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రోడ్లు వెంటనే మరమ్మతు పనులు పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వాజేడు వెంకటాపురం మండలాల అభివృద్ధి పనులు గాలికి వదిలేసారని అన్నారు ,మంత్రి సీతక్క సొంత జిల్లాలో ఈ రెండు మండలాల అభివృద్ధి పనులు ఆగిపోవటం దారుణం అని అన్నారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు,సీతక్క ములుగు జిల్లాలోని అన్ని మండలాలను పర్యటించి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఈ రెండు మండలాలను గాలికి వదిలి వేశారని నిప్పులు చెరిగారు వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆర్ అండ్ బి అధికారి (ఎస్సి) వెంకటేశ్వర్లు



సమాచారం తెలుసుకొని రాస్తారోకో చేస్తున్న ఆదివాసి సంఘాల దగ్గరికి వెళ్లి రోడ్డు మరమ్మత్తు పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారో విరమించారు

# అనాధ చిన్నపిల్లల ఆశ్రమంలో డాక్టర్ హనుమాన్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొలి సమయం తొర్రూరు జనవరి 4**
తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్నేహ నివాసం అనాధ చిన్నారుల ఆశ్రమంలో డాక్టర్ హనుమాన్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో ఆత్మీయంగా మరియు అనంతపరితంగా నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి రాజా రామ్మోహన్ రెడ్డి దంపతుల మరియు ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల కుటుంబ సభ్యులు వేడుక లో పాల్గొన్నారు డాక్టర్ రాజేందర్ రెడ్డి స్నేహ నివాసంలో చిన్నాలతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు



పిల్లలు పాడిన పాటలు అందించిన శుభాకాంక్షలు వేడుకను మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయి ఆశ్రమంలోని చిన్నారులు ప్రత్యేక ఆహారం అందజేయడం జరిగింది. స్నేహనివాసం పిల్లలు సౌసచలం కావాలని అడగగా వెంటనే స్పందించిన హనుమాన్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ట్రస్టు ద్వారా కట్టిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నియోజకవర్గ నాయకులు పట్టణ నాయకులు సీనియర్ నాయకులు యువత నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలే పార్టీ పట్టు కొమ్మలు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొలి సమయం తొర్రూరు జనవరి 4**
తొర్రూరు మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి ప్రతి కార్యకర్తను ఇబ్బంది పడకూడదని ముందుచూపుతో కెసిఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంలో వారికి ఇన్సూరెన్స్ కల్పించి అండగా ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు అందులో భాగంగానే నేడు తొర్రూరు మండలం అమ్మపురం గ్రామానికి చెందిన అగ్నిర పంతులు వెంకటపురం గ్రామానికి చెందిన గుండాల నరసయ్య కుటుంబాలకు రెండు లక్షల రూపాయల చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల గ్రామాల నాయకులు పాల్గొన్నారు



# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



**తొలి సమయం పాలకుర్తి జనవరి4**
పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన గర్వందుల అచ్చి (అశోక్) గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజున తుది శ్వాస విడిచారు. తనకు భార్య, ఒక కూతురు ఉంది. శనివారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి 5ఏండ్ల కూతురు జశ్విత తన తండ్రికి తలకొరివి పెట్టడంతో చూసిన ప్రతి ఒక్కరిని కలచివేసింది. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కొడకండ్ల టీజీఆర్ఎస్ గురుకుల విద్యార్థినిలు

**తొలి సమయం కొడకండ్ల జనవరి 4**





జనగామ జిల్లాలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఏకశిల విద్యా కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో కొడకండ్ల మండలం తెలంగాణ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు జి. కీర్తి ప్రియ ద్వితీయ స్థానము, పి, వైష్ణవి తృతీయ స్థానము పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. అలాగే ఈనెల 20న నిర్వహించే రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని ప్రిన్సిపల్ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినీల ను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం కొడకండ్ల జనవరి 4**
కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మల్లబోయిన క్రాంతి తాతయ్య సత్తయ్య ఇటీవల మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాను అండగా ఉంటామని తెలిపారు వారితో రైతుబంధు అధ్యక్షులు ఢీకొన్న కోటేశ్వరరావు పాలకుర్తి మాజీ ఎంపీపీ జ్యోతి కొడకండ్ల మండల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రత్యేక పూజలు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు



**తొలి సమయం తొర్రూరు జనవరి 4**
పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభ స్వాగతం పలికారు ఆలయంలో స్వామివారికి అభిషేకం మరియు ఆరాధన చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. తదుపరి పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసినారు ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు వివిధ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్లు తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వివిధ హెూదాల గల నాయకులు పాల్గొన్నారు.



